




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శుక్రవారం | 25 ఏప్రిల్ 2025

పేజీలు 8


### కర్నూలు సిటీ రైల్వే స్టేషన్‌లో

# వేగంగా అభివృద్ధి పనులు

- కర్నూలు సిటీ -సికింద్రాబాద్ సెక్షన్‌ను తనిఖీ చేసిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్



అధికారులతో కలిసి తనిఖీ నిర్వహిస్తున్న దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్

**కర్నూలు, మేజర్ న్యూస్ :** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ గురువారం కర్నూలు రైల్వే స్టేషన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు హైదరాబాద్ డివిజన్‌లోని కర్నూల్ సిటీ–సికింద్రాబాద్ సెక్షన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సమయంలో ఆయనతో పాటు హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్ మరియు ప్రధాన కార్యాలయం మరియు డివిజన్ నుండి ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. అరుణ్ కుమార్ జైన్, బాల బ్రహ్మేశ్వర జోగుళాంబ హాల్ట్ స్టేషన్ నుండి తనిఖీని ప్రారంభించారు.

మిగతా 2లో

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** ఆరుగాలం శ్రమటోర్చి కష్టపడే రైతన్నలకే ప్రతి ఏటా నష్టలు ఎదురవుతున్నాయి. పంటల సాగుకోసం వేలాది రూపాయిలు కర్చు పెడితే ప్రకృతి వైపరీత్యా కారణంగా కురిసిన ఆకాల వర్షాలకు నష్టలు ఎదుర్కోంటున్నామని రైతులు బెంబేలేత్తిపోతున్నారు. ఈ సారి కూడా రైతులు నష్టల బాటలో మునిగిపోయారు. తుంగభద్ర దిగువ కాలువ కింద రబీ సీజన్‌లో గంగాకావేరి,ఎర్రమల్లి ఇతర రకాల పంటలను సాగు చేశారు. పంటల కోసం వేలాది రూపాయిలు పెట్టుబడి పెట్టారు. పంట చేతికి వచ్చే సమాయానికి ఆకాల వర్షాలకు పంట నేలకూలడం..పంటను కోస్తే పోలంలో నీరు చేరి వరి ధాన్యం తడిసిపోవడంతో రైతన్నల ధాన్యాన్ని ఆరివేస్తు ధాన్యాన్ని కాపాడుకుంటు ధాన్యంపై తారుపళ్ళును కప్పుతు చాలా ఇబ్బందులు పడుతున్నారు.రైతుల ఇబ్బందులు వర్ణానాతీతం.పెట్టుబడి మాత్రం అధికంగా పెట్టారు.

మిగతా 2లో


- పెట్టుబడి మోత..దిగుబడి అంతంత మాత్రమే..
- గిట్టుబాటు ధర లేనేలేదు..
- ప్రతి ఏటా నష్టపోతున్న రైతన్న గోడును ఎవరు పట్టించుకోరు
- రైతులను విస్మరిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు
- రైతులు పండించిన వరి ధాన్యానికి మద్దత్తు ధరను
- కల్పించాలంటున్న రైతు సంఘాలు



వరి ధాన్యాన్ని తారుపళ్ళులో ఆరవేస్తున్న రైతులు

### అకాల వర్షానికి బెంబేలెత్తిపోతున్న

# వరి రైతులు



# ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పాలి

- బడ్డీ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ, నిరసన
- అంబులెన్స్‌కు దారిచ్చి మానవత్వం చాటుకున్న నిరసనకారులు
- హిందూ ధర్మ పరిరక్షణ వేదిక

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కశ్మీర్‌లో నిత్యం ఉగ్రవాదులతో దాడులు చేయిస్తూ అమాయక ప్రజల ప్రాణాలను బలిగొంటున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పాలని హిందూ ధర్మ పరిరక్షణ వేదిక నాయకులు డిమాండ్ చేశారు. కాశ్మీర్‌లోని

మిగతా 2లో



ర్యాలీగా వస్తున్న విహెచ్‌పి నాయకులు

### వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా

# ముస్లింల భారీ ర్యాలీ

6లో



వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా ఆదోని పట్టణంలో ర్యాలీ దృశ్యం

### సివిల్ సప్లై,ఫుడ్ సెఫ్టీ అధికారుల

# ఆకస్మిక తనిఖీ



తనిఖీలు చేస్తున్న జిల్లా సివిల్ సప్లయ్, ఫుడ్‌సేఫ్టీ అధికారులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ఆదేశాల మేరకు జిల్లాలో సివిల్ సప్లయ్, ఫుడ్ సేఫ్టీ, డ్రగ్,తూనికల కొలతల శాఖ అధికారులు పలు దుకాణాలు, రైతు బజార్, పెట్రోల్ బంకులు, రైతు భరోసా కేంద్రాలు, ఎంఎల్‌ఎస్ పాయింట్, మెడికల్ డయాగ్నోస్టిక్ సెంటర్స్, సినిమాహాళ్లు,

మిగతా 2లో

# ఉగ్రవాద దాడిని ఖండిస్తూ..కదం తొక్కిన హిందూ సంఘాలు




హిందూ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో హిందూ సంఘాల ర్యాలీ

- భారత్‌మాతాకు జై అంటూ శాంతియుత నిరసన ర్యాలీ
- ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలి..పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పాలి
- అందరిదీ ఒకటే నినాదంతో హోరెత్తిన నంద్యాల
- జనసేన,నందిపైపుల సంస్థల ఆధ్వర్యంలో ర్యాలీ

**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :** జమ్మూకశ్మీరంలోని పెహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు ఒక్కసారిగా దాడిచేసి తుపాకులతో హిందువులను కాల్చిచంపిన ఘనతో దేశం యావత్తు ఒక్కసారిగా ఉలిక్కిపడడంతో హిందూ సమాజం మేల్కొని ఉగ్రదాడిలో మృతి చెందిన హిందువుల కుటుంబాలకు నివాళులర్పిస్తూ హిందూ పరిరక్షణ వేదిక

మిగతా 2లో

సూర్య www.suryaa.com
శుక్రవారం | 25 ఏప్రిల్ 2025

## అకాల వర్షానికి బెంబేలెత్తిపోతున్న వరి రైతులు

(మొదటి పేజీ తరువాయి)

దిగుబడిమాత్రం అంతంతా వచ్చినా ధాన్యంను విక్రయించడానికి వెళ్తే ధరమాత్రం లేనే లేధని రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.మండలంలో గజ్జహళ్లి,హొళగుంద ఇతర గ్రామాలో వర్షాలు కురవడంతో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసే నాథడే లేరన్నారు. ఎందుకంటే వర్షాలు కురుస్తుంటే మీ ధాన్యాన్ని కోనుగోలు చేసుకుని మేము ఎక్కడ పెట్టుకోవాలన వ్యాపారస్తులు అంటున్నారు.ఇక్కడ కాకుండా కర్ణాటక రాష్ట్రం శిరుగుప్ప ప్రాంతానికి ధాన్యాన్ని ట్రాక్టర్‌లో తరలించి మిల్లర్లకు ఇవ్వాలని కుంటే ధాన్యాన్ని పరిశీలించి తమకు ఇష్టం వచ్చిన ధరలకు అడుగుతున్నారని రైతులు చెప్పారు.కనీస మద్దత్తు ధర లేకపోవడంతో గత్యంతరంలేక తక్కువ ధరకే విక్రయించి పూర్తిగా నష్టపోతున్నారు.రైతులకు ప్రతి ఏటా ఇలాగే జరగుతున్న రైతులను ఎవ్వరు పట్టించుకోవడంలేదని రైతులు పండించిన ధాన్యానికి కనీసం మద్దత్తు ధరను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించడంలేదని రైతు సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు.రైతులకు అది చేస్తాం..ఇది చేస్తామని కేవలం మాటాలకే కానీ ఆచరణలో లేనే లేదని చెబుతున్నారు.ఇప్పటికైన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కల్పించి రైతులు పండించిన వరి ధాన్యమ క్వింటాల్ రూ.2 వేలు మద్దత్తు ధరను కల్పించాలని రైతు సంఘాలు ప్రభుత్వాన్ని,ప్రభుత్వా అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## సివిల్ సప్లై,ఫుడ్ సెఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీ

(మొదటి పేజీ తరువాయి)


తనిఖీలు చేస్తున్న జిల్లా సివిల్ సప్లయ్, ఫుడ్‌సేఫ్టీ అధికారులు

ఈ సందర్భంగా డిఎస్‌ఓ రాజా రఘువీర్ మాట్లాడుతూ రైతుబజార్ లోని రామయ్య అనే పండ్ల వ్యాపారి పాడైపోయిన పండ్లను అమ్ముతున్న ందుకు అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని, వెంకటరమణ కాలనీలో రాఘవయ్య ప్లాస్టిక్ బ్యాగులు అమ్ముతున్నందుకు రూ.5వేలు జరిమాన విధించామన్నారు. వెల్దుర్తి లోని సాయి శ్రీనివాస కమర్షియల్ ఏజెన్సీ నందు తనిఖీలు చేయగా అక్కడ రికార్డుల నిర్వహణ సరిగా లేనందున ఏజెన్సీపై వాణిజ్య పన్నుల అధికారులు రూ.25వేలు జరిమానా విధించారు. నిత్యం ఈ దాడులు కొనసాగుతూనే ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారి రాజగోపాల్, లీగల్ మెట్రాలజీ అధికారి శ్రీరాముడు, జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి నాగప్రసాద్ బాబు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ విశ్వేశ్వరరెడ్డి, కమర్షియల్ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి వెంకట రంగారెడ్డి, తహశీల్దార్ గిరికుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏకాదశిని పురస్కరించుకొని అన్నదానం

**డోన్, మేజర్‌న్యూస్‌:** పట్టణంలోని పాతపేట శ్రీశ్రీ ద్రోణపురి వీరాంజనేయస్వామి గుడి భక్త బృందం గురువారం పాతబస్టాండ్ నందు ఏకాదశిని పురస్కరించుకొని ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడి భక్త బృందం మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమానికి తన వంతు సాయంగా వంటల ప్రమీల రూ.25కేజీల బియ్యం ప్యాకెట్ అందించారు. అదేవిధంగా ఇంకా దాతలు ఎవ్వరైనా వారి జన్మదిన వేడుకలు, పెళ్ళిరోజు వేడుకలు వంటి కార్యక్రమాలకు అన్నదానం చేయదలచిన వారు గుడి పూజారి సురేష్‌స్వామిని సెల్‌:-7330737822 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.



## ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)


కలెక్టరేట్ ముందు కొవ్వొత్తులతో నిరసన

పహల్గామ్‌లో ఉగ్రవాదులు హిందువులపై దాడి చేసి 28మందిని కాల్చిచంపడాన్ని నిరసిస్తూ హిందూ ధర్మ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో పలు హిందూ సంస్థలు, వ్యాపార సంస్థలు గురువారం స్థానిక జడ్పీ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ముందు హిందూ ధర్మపరిరక్షణ వేదిక కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టింది. ఉగ్రవాదులను ఉరితీయాలి, ఉగ్రవాదం నశించాలి, హిందుస్తాన్ జిందాబాద్, పాకిస్తాన్ ముర్దాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూపరిషత్ జిల్లా అధ్యక్షుడు పిసి మద్దిలేటి, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు రామకృష్ణులు మాట్లాడుతూ మతోన్మాద ఉగ్రవాదులు పహల్గామ్‌లో హిందువుల ఆధార్ కార్డులు వెతికి కల్మ చదవమని డిమాండ్ చేసి, సున్తీ చేశారా లేదా? చూసి హిందువులను మాత్రమే తుపాకులతో దారుణంగా కాల్చి చంపడం దారుణమన్నారు. మగవారిని కాల్చి చంపి ఆడవారిని మోడీకి వెళ్లి చెప్పుకోమనడం వారి తమ చాందసానికి నిదర్శనమన్నారు. ఈ దాడి జరగడానికి మూడురోజుల ముందు పాక్ సైనిక అధ్యక్షుడు రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి కాశ్మీర్ విషయంలో అభిప్రాయ సేకరణ కొరకు ప్రీమట్యూర్ ఎన్నికలు నిర్వహించాలని చెప్పడం అగ్నికి ఆజ్యం పోసినట్లయిందని అన్నారు. కుట్ర వెనుక అనేక కోణాలు ఉన్నాయని దీనికి పాకిస్తాన్ ప్రభుత్వమే ఉగ్రవాదులను వెనక ఉండి నడిపించిందని ఆరోపించారు. ఉగ్రవాదులు కాశ్మీర్ ఇస్లాం భూమి అని ఇక్కడ మందిరాలు, టూరిస్టులు ఉండడానికి వీలు లేదని, గుడులు కడితే కూల్చేస్తామని, టూరిస్టులు వస్తే చంపేస్తామని ఓ వీడియో విడుదల చేయడంతో ఈ ఉదంతం వెనుక పాకిస్తాన్ ప్రమేయం ఉన్నట్లు స్పష్టమవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర మీడియా కన్వీనర్ మాళిగ భాను ప్రకాష్, విహెచ్‌పి నాయకులు ప్రతాప్‌రెడ్డి, ఈపూరి నాగరాజు, ఉపేంద్ర నాయక్, బిజెపి నాయకులు రంగస్వామి, కాశీ విశ్వనాథ్, నాగఫణి శాస్త్రి, వివిధ కుల సంఘాల నాయకులు, ధార్మిక సంస్థలు, హిందూ ఉపాధ్యాయ సమితి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు సిటీ రైల్వే స్టేషన్‌లో వేగంగా అభివృద్ధి పనులు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన ప్రయాణీకుల సౌకర్యాలు, స్టేషన్ ఆస్తులు మరియు స్టేషన్ పరిసర ప్రాంగణాన్ని పరిశీలించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏ.బి.ఎస్.ఎస్.) లో భాగంగా రూ. 6.07 కోట్ల వ్యయంతో స్టేషన్‌లో జరుగుతున్న పునరాభివృద్ధి పనుల పురోగతిని కూడా ఆయన సమీక్షించారు. నిర్మాణ పనులు పురోగతిలోనున్నపుడు పాటిస్తున్న భద్రతా విధానాలు మరియు మార్గదర్శకాలను ఆయన పరిశీలించారు. అలాగే, నిర్దేశించిన సమయంలోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.తదుపరి కర్నూల్‌లో నిర్మిస్తున్న కోచ్ మిడ్‌లైఫ్ రిహాబిలిటేషన్ వర్క్‌షాప్ (సి.ఎమ్.ఎల్.ఆర్)కి నూతన లైన్ అనుసంధానాన్నికి సంబంధించిన నిర్మాణ పనులను పరిశీలించారు. కొత్త లైన్ మరియు వర్క్‌షాప్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులు జనరల్ మేనేజర్‌కు వివరించారు. జనరల్ మేనేజర్ కర్నూలులో సి.ఎమ్.ఎల్.ఆర్ వర్క్ షాప్ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. సి. ఎమ్.ఎల్.ఆర్ వర్క్‌షాప్ నిర్మాణ పనులకై 2013-14 సంవత్సరంలో ప్రాథమికంగా 283 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేయబడ్డా తరువాత దానిని రూ. 562 కోట్లకు సవరించారని వివరించారు.ఈ వర్క్‌షాప్ పూర్తయిన తర్వాత, నెలకు 50 కోచ్‌లను మరమ్మతు చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని చెప్పారు. వర్క్‌షాప్‌లో అవసరమైన యంత్రాలు కూడా అమర్చబడతాయని,తద్వారా కోచ్‌ల కాలానుగుణ ఓవర్ హాలింగ్ ఇక్కడ చేయవచ్చని చెప్పారు.మొదటి దశలో నాన్-ఏసీ కోచ్‌ల మరమ్మత్తు చేపట్టే పని పూర్తవుతుందని, తరువాత ఏసీ కోచ్‌ల నిర్వహణను చేపట్టడానికి వర్క్‌షాప్‌ను పెంచుతారని తెలిపారు. కర్నూలు ఎంపీ నాగరాజు బస్తీపాటి జనరల్ మేనేజర్‌ను కలిసి



తన అధికార పరిధికి సంబంధించిన రైలు అభివృద్ధి ప్రణాళికలపై చర్చించారు. ఆ తరువాత జనరల్ మేనేజర్ కర్నూల్ సిటీ రైల్వే స్టేషన్ తనిఖీచేసి ప్రయాణీకుల సౌకర్యాలు/వసతులు, స్టేషన్‌లోని సర్క్యులేటింగ్ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. కర్నూల్ సిటీ రైల్వే స్టేషన్‌లో రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ఆయన ప్రారంభించారు మరియు స్టేడియంలో అందుబాటులో ఉన్నసౌకర్యాలు, ఓపెన్ జిమ్ ,పిల్లల ఆట స్థలం మొదలైన వాటిని సమీక్షించారు మరియు పచ్చని వాతావరణం కోసం ఒక మొక్కను నాటారు. రైల్వే ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు ఆధునిక క్రీడా పరికరాలను ఉపయోగించడం ద్వారా వారి క్రీడా నైపుణ్యాలు మరియు వ్యక్తిత్వ ఫిట్‌నెస్‌ను పెంపొందించుకోవడానికి ఈ స్టేడియం ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.తరువాత, జనరల్ మేనేజర్ కర్నూలు నుండి సికింద్రాబాద్ సెక్షన్ వరకు రియర్ విండో తనిఖీని నిర్వహించారు. ఈ తనిఖీలో వంపులు, వాలుతలం , వంతెనలు, సిగ్నల్స్ మరియు ట్రాక్‌ల నిర్వహణ మొదలైన అనేక భద్రతా అంశాలను సమీక్షించారు.

## ఉగ్రదాడిని ఖండిస్తూ కదంతొక్కిన హిందూ సంఘాలు

(మొదటి పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో హిందూ సంఘాల భారీ శాంతియుత ర్యాలీ నిరసన తెలియజేశారు. విహెచ్‌పి అధ్యక్షుడు బుగ్గన చంద్రమౌళీశ్వరరెడ్డి, విహెచ్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శేషసాయి, నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాజు, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు శ్రీనివాస్, రామాంజనేయులు, రామకృష్ణా విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డి, ఆర్యవైశ్య ప్రముఖులు కౌన్సిలర్ కండే శ్యాంసుందర్‌లాల్, నేట్ల మహేశ్వర్‌రెడ్డి, మేడాము రళీలతో మరికొన్ని వ్యాపార సంఘాలు, కుల సంఘాలు, యూనియన్లు సేవా సంస్థలు ప్రజలు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ నిరసన ర్యాలీ టెక్కెలోని భరత మాత గుడివద్ద నుంచి శాంతియుతంగా పట్టణంలోని శ్రీనివాససెంటర్ మీదుగా కల్పనాసెంటర్, గాంధీచౌక్ వరకు కొవ్వొత్తులతో నివాళులర్పిస్తూ కొనసాగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్‌లో పర్యాటకులపై తీవ్రవాదులు దాడిచేసి మతం చూసి కాల్చి చంపిన సంఘటనలో మరణించిన భారతీయులకు నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. భారతీయులంతా కేంద్ర ప్రభుత్వం వెంట ఉన్నారని తీవ్రవాద చర్యలను దేశంలోని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ర్యాలీలో కషాయ జెండాలు, భారతదేశ జెండా పట్టి పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నినదిస్తూ ఉగ్రవాదులను ఏరిపారేయాలని కేంద్రాన్ని కోరారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసి అమాయక ప్రజలను చంపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని తెలిపారు. గాంధీచౌక్‌లో జరిగిన నిరసన ర్యాలీకి మద్దతుగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని మాట్లాడుతూ ఉగ్రదాడి అమానుషమని అమాయకులపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు.


భరతమాత గుడి వద్ద నుంచి ర్యాలీగా వెళ్తున్న దృశ్యం


జనసేన పార్టీ ఆధ్వర్యంలో మౌనదీక్షలో రాచమడుగు చందు సుందర్‌లు

**నందిపైపుల సంస్థ ఆధ్వర్యంలో :** కాశ్మీర్‌లోని పహల్గావ్‌లో ఉగ్రదాడిని నిరసిస్తూ నందిపైపుల సంస్థల ఉద్యోగులు ఎండి సుజల ఆధ్వర్యంలో భారీ నిరసన శాంతియుత ర్యాలీ నిర్వహించారు. నంది సంస్థల్లో పనిచేస్తే ప్రతి ఉద్యోగి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం, పద్మావతినగర్, కల్పనాసెంటర్, గాంధీచౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. హిందూ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతియుత ర్యాలీకి మద్దతు పలికారు. ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళులర్పించారు. ఉగ్రవాద దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని తెలిపారు.


**నంద్యాల జనసేన నేత చందు, సుందర్‌ల ఆధ్వర్యంలో :** పెహల్గాంలో జరిగిన దుర్ఘటనకు నిరసనగా జనసేన పార్టీ అధిష్టానం ఆదేశానుసారంగా మూడు రోజుల పాటు ప్రకటించిన సంతాప దినాలలో భాగంగా నంద్యాల జనసేన నాయకులు రాచమడుగు చందు, సుందర్‌ల ఆధ్వర్యంలో మొదటి రోజు సాయంత్రం గాంధీచౌక్ కూడలిలో కొవ్వొత్తులతో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. రెండో రోజు నంద్యాల మున్సిపల్ కార్యాలయం పక్కన నేలపై కూర్చొని మౌనదీక్ష చేపట్టి జరిగిన ఘటనకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. మూడో రోజు శ్రీనివాససెంటర్‌లో మానవహారంగా ఏర్పడి బాధిత కుటుంబాలకు సంఘీభావంగా వారి కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా జనసేన సీనియర్ నాయకులు గురుబాబు, సీనియర్ నాయకులు రాము, దండు మురళి, శివ, శేఖర్, సంజీవ్, రాయుడు, నాగరాజు, మహిళలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జేసీ విష్ణుచరణ్

## సాంప్రదాయ విధానంలో మాగపెట్టిన మామిడి పండ్లను మాత్రమే విక్రయించండి : జేసీ విష్ణుచరణ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సిజనల్ పండ్లు పక్వానికి వచ్చేందుకు విషపూరితమైన రసాయనాలు వాడి మాగపెట్టేస్తున్నారని, వాటి స్థానంలో సాంప్రదాయ విధానంలో మాగపెట్టిన మామిడి పండ్లను మాత్రమే క్రమ విక్రయాలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పండ్ల దుకాణాల వ్యాపారులు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ పండ్లు పక్వానికి వచ్చేందుకు రసాయనాల వాడకాన్ని నిరోధించి వినియోగదారుల ఆరోగ్య రక్షణకు తోడ్పాటు అందించే సాంప్రదాయ ప్రక్రియలో మాగబెట్టిన పండ్ల విక్రయాలకు పండ్ల దుకాణదారులు సహకరించాలని కోరారు. పండ్లు మాగబెట్టే ప్రక్రియలో రసాయనాలు నిరోధించేందుకు వ్యాపారులు, వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నారు. పురపాలక, గ్రామ పంచాయతీలలో ఆరోగ్య, వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులు ఈ విధానాన్ని నిలువరించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సహజ హార్మోన్ ఎథిలిన్ గ్యాస్ చేయడం ద్వారా మామిడి పండ్లను మాగబెట్టవచ్చున్నారు. ప్రజలకు హాని కలిగించే రసాయనాలు ఉపయోగించి పండ్లు మాగబెట్టే విధానాన్ని పూర్తిగా అరికట్టాలని సూచించారు. రసాయనాలు ఉపయోగించి మాగబెట్టే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం రద్యాన శాఖ అధికారులు పండ్లను మాగబేట్టే సురక్షిత విధానాలపై రైతులకు, వ్యాపారులకు అవగాహన కల్పించారు. ఆహార భద్రతా శాఖ సిబ్బంది శాంపిల్స్ సేకరించి రసాయనాలు వాడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పుడ్ సేఫ్టీ అధికారి వెంకట రాముడు, షాషావలి, ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, డీపీవో జమ్మీవుల్లా, ఏడీ మార్కెటింగ్ రెహెమాన్, మున్సిపల్ కమీషనర్లు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధిలో పంచాయతీ రాజ్ వ్యవస్థ కీలకం - ఎంపిపి



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** దేశ అభివృద్ధిలో జాతీయపంచాయతీ వ్యవస్థ ఎంతో కీలకమని ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి, ఎంపిడిఓ ఫజుల్ రహిమాన్ ,పి ఆర్ ఏ ఈ. డిటి మహేష్ అన్నారు.గురువారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఫజుల్ రహమాన్ ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ను నిర్వహించా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1992లో భారత రాజ్యాంగం 73వ చట్ట సవరణ ద్వారా గ్రామ జిల్లా స్థాయిలలో గ్రామపంచాయ తీల ద్వారా పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పడగా 1993 ఏప్రియల్ 24న అమలులోకి వచ్చిందని అన్నారు. మొదటిసారిగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 2010 ఏప్రియల్ 24 న తొలిసారిగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవన్ని ప్రారంభించారని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు, ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని అన్నారు.అనంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామాల అభివృద్ధిని వివరించారు. ఈఓ ఆర్డీ మల్లికార్జున, ఎంఇఓ సోమ శేఖర్ ,ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసిలు, పంచాయతీకార్యదర్శిలు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉగ్రదాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

### ఏపిఎస్ఎస్‌డిసిఎల్ చైర్మెన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి



**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఉగ్రదాడిలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, ఉగ్రవాదులు మూకుమ్మడిగా దాడులు నిర్వహించి 28 మందిని ఊచకోత కోయడం దారుణమన్నారు. కశ్మీర్‌లోని విహారయాత్రలకు వెళ్ళిన వ్యక్తులపై విచక్షణరహితంగా దాడి చేశారని, అమాయకులను చంపడం దారుణమన్నారు. ఈ దాడుల్లో ఇద్దరు తెలుగువారు మృతి చెందడం బాధాకరమని, మృతుల కుటుంబీకుల్లో మనోధైర్యం వీడరాదని, మానవత్వం ఉన్న ఎవ్వరూ ఇలాంటి దాడులు చేయరన్నారు. భారత ప్రభుత్వం ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకలిస్తుందని, ఇలాంటి దాడులు చేసిన ఉగ్రవాదులకు భారత ప్రభుత్వం గుణపాఠం చెబుతుందన్నారు.

## డీఎస్సీలో బేడ బుడగ జంగం కులాన్ని నమోదు చేయాలి


డిఈఓ శ్యామ్యూల్ పాల్‌కు వినతిపత్రం అందిస్తున్న మనోహర్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** డిఎస్‌సి నోటిఫికేషన్‌లో బేడ బుడగ జంగం కులాన్ని నమోదు చేసే ప్రక్రియను పూర్తి చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్ డిఈఓ శ్యామ్యూల్ పాల్‌ను కోరారు. గురువారం డిఈఓ శ్యామ్యూల్ పాల్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో 15మంది బిఈడి, టిఈటి, డైట్ పూర్తయిన డిఎస్‌సి అభ్యర్థులు ఉన్నారని వారికి ఆన్‌లైన్ నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని తెలిపారు. అలాగే మే 1న బుడగ జంగాల ఎస్ఎస్‌సి విద్యార్థులకు బహుమతుల ప్రధాన పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు


పంచాయతీ కార్యదర్శులను సన్మానిస్తున్న మండల పరిషత్ సిబ్బంది

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏవో శ్యామలాదేవి, ఈఓఆర్డి రామకృష్ణవేణి, ఏపీవో వసుధ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసుకోవడానికి ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా పూర్తిస్థాయిలో అధికారాలను గ్రామ స్థాయి పంచాయతీలోని కల్పించారన్నారు. స్థానిక పరిపాలన వ్యవహారంలో పంచాయతీరాజ్ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుందని తద్వారా గ్రామాలతో పాటు దేశం అభివృద్ధి బాటలో పయనిస్తుందని వారు తెలిపారు. అనంతరం నారాయణపురం పంచాయతీ కార్యదర్శి శేషకుమారి, బండి ఆత్మకూరు-2 గ్రేట్ ఫైవ్ పంచాయతీ కార్యదర్శి చక్రధర్ ను మండల పరిషత్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ఫణీంద్ర, టి ఏ లు అభిషేక్ రాజు,రోజా రాణి,రాణి,కృష్ణవేణి,మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో శ్రీ చైతన్య విజయభేరి



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** పదవ తరగతి ఫలితాల్లో కల్లూరు అర్బన్ శ్రీనగర్ కాలనీలో ఉన్న కె ఫోర్ బ్రాంచ్ శ్రీ చైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయభేరి మోగించారని ఆ పాఠశాలల ఏజీఎం సురేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23న వెలువడిన పది ఫలితాల్లో 594మార్కులతో విరాట్ ప్రజ్వల్ పాఠశాల టాపర్‌గా నిలిచాడని, సాదిక్ హుస్సేన్ 593, టి ఇందు 590, ఎస్ హరిణి 589, ఎస్ హసీనా 589, కె రీతు 589, ఎస్ కావ్య 588మార్కులు సాధించారని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో శ్రీ చైతన్య విద్యాసంస్థలు నడుస్తున్నాయని పోటీ పరీక్షలు ఏవైనా తమ సంస్థల విద్యార్థులు ప్రణాళికబద్ధంగా విద్యనభ్యసించి మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన ఇస్తున్నామని అందుకు నిదర్శనమే ఈ మార్కులు అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ సుహాసిని ఆద్వర్యంలో ఏజీఎం సురేష్, ఆర్ఐ రామాంజనేయులు, డీన్ హుస్సేన్, ఉపాధ్యాయులతో కలిసి సన్మానించి అభినందించారు. అనంతరం ఉత్తమ బోధన చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులున్నారు.

## నగరపాలక మేనేజర్‌కు అదనపు బాధ్యతలు



**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ మేనేజర్ చిన్నరాముడికి కమీషనర్ యస్ రవీంద్రబాబు అదనపు బాధ్యతలు కేటాయించారు. ప్రజా సంబంధాల అధికారి కెఎల్‌యన్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం పొదిలి కమీషనర్‌గా బదిలీ చేసిన నేపథ్యంలో ఆయన నిర్వర్తించిన బాధ్యతలను కమీషనర్ మేనేజర్ చిన్నరాముడికి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

చిన్నరాముడు, నగరపాలక సంస్థ మేనేజర్

## సుంకుల పరమేశ్వరీని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని


అమ్మవారిని దర్శించుకుంటున్న కాటసాని దంపతులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని సోమయాజులపల్లెలో సుంకుల పరమేశ్వరి ఆలయం విగ్రహ ప్రతిష్టలో మాజీ ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా వైసిపి అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఆయన సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించి ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి రంగనాథగౌడ్, గ్రామ వైసిపి నాయకులు మదన్మోహన్, పలువురు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ అధికారులకు సన్మానం



**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం జరిగింది. మండలంలో పని చేస్తున్న ఈఓపిఆర్‌డి ప్రకాష్ నాయుడు, మండల ఇంజనీర్ చెంచయ్య, సీనియర్ అసిస్టెంట్ రామసుబ్బయ్యలను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మానంలో ఎంపీడీఓ వరప్రసాద్ రావు జరిగిన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సురేంద్రనాథ్ రెడ్డి, మల్లీశ్వరీ, జ్యోతి, తదితరులు పాల్గొని సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని జరుపుకోవడం శుభపరిణామమని అన్నారు.

# సంగీత సాహిత్య సారధి సిఎం చంద్రబాబు



**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** సంగీత సాహిత్య సారధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని పత్తి ఓబులయ్య అన్నారు. సిఎం చంద్రబాబు జన్మదిన వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా సంగీత కళాకారులు గురువారం రాత్రి సిఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి గుమ్మడి గోపాలకృష్ణ పాడిన పుడతారు ఎందరో మానవులు అనే గీతాన్ని ఆలపించారు. అనంతరం కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళారత్న పత్తి ఓబులయ్య మాట్లాడుతూ సిఎం చంద్రబాబు రాష్ట్రానికి అందిస్తున్న సేవలను వివరించారు. జిల్లాలోని గాయకులను సమీకరించి ఐదోరోజు సంగీత విభావరి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో బాగంగా గాయకులను ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాక్షేత్రం మాజీ అధ్యక్షులు దస్తగిరి, మున్సిపల్ మేనేజర్ చిన్న రాముడు, కార్యదర్శి మహమ్మద్ నియాలు వున్నారు. సన్మానం అందుకున్న సంగీత కళాకారులు ఇబ్రహీం హబీట్ శ్రీనివాసులు ఈఆర్కె ప్రసాద్, కె బాల వెంకటేశ్వర్లు, ఎస్ ఖాజావలితో పాటు సుధారాణి, సుజాత, మహమ్మద్ మియాలు వున్నారు. అనంతరం గజల్స్ జానపద పాటలు సినిమా పాటలు గాయకులు ఆలపించారు. నేడు నృత్య విభావరి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



# రైతుల భూ సర్వే సమస్యలకు పరిష్కారం చూపండి

**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా రీ సర్వే జరిగిన గ్రామాలలో భూ సర్వే సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా సర్వే అండ్ ల్యాండ్స్ రికార్డ్ ఏడి జయరాజ్ తెలిపారు. బండి ఆత్మకూరు మండలంలోని కడమల కాల్వ గ్రామంలో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రీ సర్వే కు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. భూ సర్వే ప్రక్రియ ద్వారా రైతులకు విస్తీర్ణం సమస్యలను పరిష్కరించి రికార్డులను తయారు చేయాలన్నారు.గ్రామంలో రీ సర్వే పూర్తి అయిన రైతులకు 9(2) నోటీసులను అందజేయాలని సూచించారు. ఈ నోటీసుల ద్వారా భూముల ఎల్పిఎం నెంబర్లు ,విస్తీర్ణం రైతులకు తెలియజేయాలని విలేజ్ సర్వేయర్లకు సూచించారు. ఇప్పటికే రీ సర్వే ప్రక్రియ పూర్తవ్వాల్సిందని నిర్లక్ష్యంగా ఉండడంతో విలేజ్ సర్వేయర్లకు తీవ్రంగా హెచ్చరించారు. నిర్దేశించిన సమయంలో సర్వే ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశించారు. రీ సర్వే సమస్యల పరిష్కారం కోసం వచ్చిన రైతులతో మర్యాదగా ప్రవర్తించాలని కొందరి విలేజ్ సర్వేయర్ల తీరు పట్ల అసహన వ్యక్తం చేశారు. బండి ఆత్మకూరు మండలం నుండి పిజిఆర్ఎస్ కు ఎక్కువ శాతం రీ సర్వే సమస్యలు వస్తున్నాయని మొదట్లోనే సమస్యలను పరిష్కరించేలా సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.అటవీశాఖ భూముల హద్దులను రెవిన్యూ, ఫారెస్ట్, సర్వే గుర్తించి మరోసారి క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించాలని తహసిల్దార్ పద్మావతికి సూచించారు. సరిహద్దుల గుర్తింపు ప్రక్రియ తయారు చేసిన అనంతరం నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని ఏడి జయరాజ్ ఓ ప్రకటనలో తెలిపారు. వీరితోపాటు తహసిల్దార్ పద్మావతి, ఐ ఓ ఎస్ కృష్ణ కుమార్, డి ఐ ఓ రవీంద్రపాల్, మండల సర్వేయర్ షాహిన పర్వీన్, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు, వీఆర్వో వెంకటేశ్వర్లు, విలేజ్ సర్వేయర్లు ఉన్నారు.



**రికార్డులు పరిశీలిస్తున్న సర్వే అండ్ ల్యాండ్స్ రికార్డు ఏడి జయరాజు**

# భారతీయులపై కన్నెత్తి చూడాలంటే భయపడే విధంగా చర్యలు ఉండాలి

## – ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** భారతీయులపై కన్నెత్తి చూడాలంటే ఉగ్రమూకలు భయపడే విధంగా చర్యలు ఉండాలని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో భారతీయులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ గురువారం నంద్యాల పట్టణంలో విశ్వహిందూ పరిషత్ మరియు వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లో అమాయక భారతీయ పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి మన దేశ సారభౌముత్వంపై జరిగిన దాడి అన్నారు. దేశ భద్రతని అణిచి వేయాలనే ఉగ్రవాద శక్తుల ప్రయత్నాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడుపై ఉందన్నారు. ఈ దాడులు మరోసారి పునరావృత్తం కాకుండా ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలందరూ ఏకమై ఉగ్రవాద చర్యను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని మౌనం పాటించి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజే స్తూ దేశ ప్రజలందరూ అండగా ఉంటారని ఫిరోజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ శ్యామ్‌సుందర్ లాల్, లాయర్ దుర్గా ప్రసాద్, యోగా గురువు ఆనంద్ గురూజీ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్యామ్‌సుందర్ గుప్తా, టీడీపీ నాయకులు గోవింద నాయుడు, ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# దోమల ద్వారా సంక్రమించే ప్రాణాంతకమైన వ్యాధి మలేరియా

**-నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** దోమల ద్వారా సంక్రమించే ప్రాణాంతకమైన వ్యాధి మలేరియా, ప్రాణాలను బలితీసుకునే మలేరియాపై అవగాహన పెంచడానికి, నివారణ మార్గాలను కనుగొనడానికి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25న ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని జరుపుకుంటారు.మలేరియా వ్యాప్తికి కారణమయే ఏకైక జీవి దోమ. ప్లాస్మోడియం అనే పరాన్న జీవుల కారణంగా వచ్చే ఈ వ్యాధి, ఇది సోకిన ఆడ అనాఫిలస్ దోమలు కుట్టినప్పుడు మనుషులకు వ్యాప్తిస్తుంది. మలేరియా ఉన్న వ్యక్తిని కుట్టిన దోమ ఇతర వ్యక్తిని కుట్టడం కూడా వల్ల కూడా ఈ వ్యాధి సోకుతుంది. అయితే ఈ వ్యాధి సోకిన వెంట నే మనం గుర్తించలేం. ఇది బయట పడటానికి కొన్ని వారాలు పట్టే అవకాశం ఉంది. ముఖ్యంగా చిన్న పిల్లలు,గర్భిణిలు, బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ కలిగిన వ్యక్తుల్లో ఈ వ్యాధి తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మలేరియా లక్షణాలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు తీసుకోవడం వల్ల ఈ వ్యాధి ప్రాణాంతకం కాకుండా జాగ్రత్త పడచ్చు. మలేరియా సోకిన వారిలో జ్వరం, తలనొప్పి,అలసట,కండరాలు, కీళ్ల నొప్పులు,మలేరియా సోకిన తర్వాత వాంతులు, వికారం,అకస్మాత్తుగా ఆకలి తగ్గడం,మతిమరుపు, చికాకు,రక్తహీనత తదితర లక్షణా లు ఉంటాయి. మలేరియా నివారణలో ప్రధానంగా మనం చేయాల్సింది దోమ కాటును నివారించడం ఇందుకోసం రాత్రి దోమ తెరల్లో పడుకోవడం, ఇంట్లోకి దోమలు రాకుండా మెస్ ఏర్పాటు చేసుకోవడం, శరీరంపై నిండైన దుస్తులు ధరించ డం లాంటివి చేయాలి, అన్నింటికన్నా ముఖ్యంగా ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.



# ఎక్సైజ్ ఫర్నీచర్ వేలాలు



**కోసిగి మేజర్ న్యూస్:** కర్నూల్ మద్యం డిపోలో ఉన్న ఫర్నీచర్ వస్తువులకు వేలాలను నిర్వహిస్తున్నట్లు ఎక్సైంజ్ సిఐ భార్గవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్వర్టర్లు, బ్యాటరీలు, కంప్యూటర్‌లు, ప్రింటర్లు, ఫ్రిజ్‌లు, ట్యాబ్‌లు, క్యాస్‌కౌంటింగ్ మిషన్‌లు, క్యాష్ టెస్ట్‌లు, సిసి కెమెరాలు వంటి ఫర్నీచర్‌లను అమ్మడానికి టెండర్లు వేయడం జరిగిందన్నారు. ఈ టెండర్లను మే 9తేదీవరకు ఉన్నట్లు ఆయన తెలిపారు. అలాగే మరిన్ని వివరాలకు కొరకు జ్టిఇట://ఛఇటభఛిజూ.ఛఇ.జౌ౪.జీ అనే వెబ్‌సైట్‌లో మరిన్ని వివరాలు పొందుపరిచారన్నారు. ఏదైనా సమస్య ఐకఔ ఈఛఇఔ. ఓంటఘౌజూ, ఇఘఛీజీఇఛీం నందు సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఇన్‌ఛార్జీ డిప్యూటీ డీఈఓను సన్మానించిన ఏపిటిఎఫ్ సంఘం నాయకులు



**ఇన్‌చార్జీ డిప్యూటీ డిఈఒను సన్మానిస్తున్న దృశ్యం**

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** కర్నూల్ జిల్లా డిప్యూటీ డిఈఒగా నియమితమైన ఆదోని మండల ఎంఈఒ రాజేంద్రప్రసాద్‌ను ఏపిటిఎఫ్ ఆదోని మండల అధ్యక్షుడు వై ముత్తన్న,నాయకులు అశ్వతప్పలు గురవారం సన్మానించారు.డిప్యూటీ డిఈఒగా నియమితులైనందుకు ఆయనకు అభినందనలు తెలుపుతు శాల్వను కప్పి పూలమాలను వేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# డిడబ్ల్యుఎంఏ విశ్రాంత ఉద్యోగి ఆత్మహత్య



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** డిడబ్ల్యుఎలో పనిచేసిన విశ్రాంత ఉద్యోగి కుటుంబాన్ని పోషించలేక, అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం ఫోర్త్ టౌన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు వెంకటాద్రి నగర్‌లోని విసి రెసిడెన్సీలో నివాసముంటున్న రాజగోపాల్‌రెడ్డి(67)కి ప్రభుత్వం నుండి రావాల్సిన శాలరీ బకాయిలు మరియు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పూర్తిగా అందకపోవడంతో అప్పుల బాధ తాళలేక ఉదయం 9గంటల ప్రాంతంలో రిజిస్టర్ కార్యాలయం పక్కనున్న ఓ వెల్డింగ్ షాపు వద్ద ఐరన్‌గేటుకు టెం కాయ తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసు కున్న కుటుంబ సభ్యులు, స్థానికులు సంఘటన స్థలానికి వెళ్లి బతికున్నా డేమోనని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు పరీక్షించి అప్పటికే చనిపోయాడని నిర్ధారించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదే హాన్ని మార్చురీకి తరలించారు. మృతుడి భార్య మణికుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఫోర్త్ టౌన్ పోలీసులు తెలిపారు.

# పర్యాటకుల పై ఉగ్రదాడి దారుణం

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** కశ్మీర్‌లోని పహల్గాంలో గత నాలుగు రోజుల క్రితం పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి దారుణమని, ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని అన్ని హిందూ ధార్మిక, కుల సంఘాలు, వ్యాపార సంఘాల సభ్యులు అన్నారు. గురువారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి, పాతబస్టాండ్ వద్ద మానవహారంగా ఏర్పడి ఉగ్రవాదులను శిక్షించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ముద్దనూరు రామాంజినేయులు, చింతకుంట సురేష్‌బాబు, పరమేశ్వరయ్య, శిశు మందిరం వాసు, గొల్ల రామ్మోహన్‌యాదవ్, గండికోట చిన్న రామాంజినేయులు, కోదండ రామయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.




**ఉగ్రదాడికి నిరసన వ్యక్తం చేస్తున్న ఆయా సంఘాల సభ్యులు**

# రహదారి ప్రమాదాల నియంత్రణకు సత్వర చర్యలు చేపట్టండి



జిల్లా రహదారుల భద్రతపై అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్** :రహదారి ప్రమాదాల నివారణ కోసం సత్వర చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రహదారుల భద్రత సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో నంద్యాల ఏఎస్పీ మంద జావలి ఆల్ఫోన్స్, ఆర్అండ్‌బి ఎస్ఈ శ్రీధర్‌రెడ్డి, ఆత్మకూరు డిఎస్పీ ప్రమోద్, నంద్యాల మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాల నివారణ కోసం సత్వర చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత జిల్లా రహదారి భద్రతా సమావేశంలోనే నంద్యాల జిల్లా నేషనల్ హైవే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్‌లో బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించినప్పటికీ ఇంకా పూర్తి చేయలేదని వాటిని త్వరితగతిన ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని నంద్యాల మున్సిపల్ కమిషనర్‌ను జేసి ఆదేశించారు. ఆర్అండ్‌బి శాఖ ఏర్పాటు చేయాల్సిన స్పీడ్ బ్రేకర్స్, మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేయాల్సిన విద్యుత్ వెలుగుల ఏర్పాటు పనులు, నేషనల్ హైవే పరిధిలో అవసరమైన గుర్తించిన ప్రదేశాల్లో బ్యారికేడ్స్ ఏర్పాటు చేయాలని తెలిఆరు. అహోబిలం నుంచి బైపాస్ రోడ్డు నుంచి నంద్యాలకు వచ్చే వాహనాలకు అపోజిట్ దారిలో రావడం వల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని వాటి నివారణ కోసం సి కర్వ్ బ్లాక్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. చాగలమర్రి గ్రామం మద్దూరుమెట్ట దగ్గర కూడా వాహనదారులు సర్వీసు రోడ్డులో వెళ్లకుండా అపోజిట్ రావడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆళ్ళగడ్డ డిఎస్పీ వివరించారు. జిల్లాలో మొత్తం 23 బ్లాక్ స్పాట్స్ ఉన్నాయని అందులో 11 పూర్తికాగా, ఇంకా 12 పెండింగ్ ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నగరంలో హెవీలోడ్ వాహనాలు ఏ సమయంలో రావాలో బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు.

# కెవిఆర్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ :** నగరంలోని కెవిఆర్ గార్డెన్స్‌లోని కెవిఆర్ పాఠశాలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాఠశాల కరస్పాండెంట్ సాధు శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ విజయలక్ష్మి, యల్‌కెజీ, ఐదవ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్స్ అందచేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025పది ఫలితాల్లో తమ పాఠశాల నుండి ప్రథమ స్థానంలో 33 మంది, ద్వితీయ స్థానంలో ఇద్దరు, తృతీయ స్థానంలో ఇద్దరు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. షైక్ అజ్మాత్ 575, షైక్ మెహబూబ్ బాషా 554, షైక్ అస్వీయ తశ్నిమ్ 539, షైక్ మహీన్ తబస్సు 534, సైయదా సారా సఫియా భుకారి 531 మార్కులు సాధించారని 9మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు తెచ్చుకున్నారన్నారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్స్ అందచేసిన దృశ్యం




పదిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతున్న దృశ్యం

# ఉత్తమ ఎంపిడిఓగా సుహాసినీ





కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అధికారులుగా అవార్డులు అందుకుంటున్న ఎంపిడిఓ, ఈఓఆర్‌డి

**వెల్దుర్తి రూరల్, మేజర్‌న్యూస్‌:** జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కర్నూలు నగరంలోని జిల్లా పపంచాయి తీరాజ్ కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష చేతుల మీదుగా వెల్దుర్తి మండల ఎంపిడిఓ సుహాసిని ఉత్తమ ఎంపిడిఓగా అవార్డును అందుకున్నారు. అదేవిధంగా ఉత్తమ ఈఓఆర్‌డిగా వెల్దుర్తి ఈఓఆర్‌డి రవికిషోర్ కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ అధికారులుగా ఎం పికైన ఎంపిడిఓ సుహాసినీ, ఈఓఆర్‌డి రవికిషోర్‌లను వెల్దుర్తి మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు(ఎంపిపి) దేశాయి లక్ష్మిదేవమ్మ, జడ్పిటిసి దాదిపోగు సుంకన్నమాదిగలతో పాటు ప్రజాప్రతినిధులు, స్థానిక మండల పరిషత్, జిల్లా పరిషత్, పంచాయితీరాజ్ శాఖ ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు.

# కోసిగి పంచాయతీ కార్యదర్శిగా తిరుమలేశ్వరరెడ్డి

### - కలెక్టర్ చేతులు మీదుగా అవార్డు అందజేత




**కోసిగి మేజర్ న్యూస్:** కోసిగి గ్రామ పంచాయితీ కార్యదర్శిగా పనిచేస్తున్న తిరుమలేశ్వరరెడ్డికి ఉత్తమ పంచాయితీ కార్యదర్శిగా ఎంపిక కావడం జరిగింది. గురువారం జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం సందర్భంగా ఈ అవార్డును కలెక్టర్ చేతులు మీదుగా అందుకున్నారు. ఆయన చేసిన సేవలు వల్ల ప్రభుత్వం గుర్తించి ఉత్తమ పంచాయితీ కార్యదర్శిగా ఎంపికచేసింది. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవలు చేయడం గుర్తించి అవార్డుకు ఎంపిక య్యారన్నారు. ఈ అవార్డుకు ఎంపిక కావడంతో సర్పంచ్ అయ్యమ్మ, మాణిక్య రాజు, రాజేష్, పంచాయితీ సిబ్బంది, అధికారులు హర్షం వ్యక్తంచేశారు.

**ఘనంగా జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం:** మండల కేంద్రమైన కోసిగిలో పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి అనురాధ, మాణిక్యరాజు ఆధ్వర్యంలో జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గాంధీజి చిత్రపటానికి, డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మారెప్ప, రాజేష్, ముఖేష్ పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన ఆరాధనోత్సవాలు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపాన వెలసిన శ్రీశ్రీ పొలికి వర చిదంబర స్వామి ఆరాధన మహోత్సవాలను గురువారం ఘనంగా ముగిసినట్లు నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరాధన మహోత్సవాలలో భాగంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, వక్తలచే సత్సంగ కార్యక్రమాన్ని చేపట్టి, అఖండ భజన, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. స్వామి వారి ఆరాధనోత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని చిదంబరస్వామి వారిని దర్శించుకున్నారు.

# సుంకులమ్మ విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరిత, మల్లెల రాజశేఖర్

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని సోమయాజులపల్లి గ్రామంలో గురువారం జరిగిన సుంకులమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలం దరు సుభిక్షం గా సంతోషంగా ఉండాలని, సకల శుభాలు కలిగి ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని మొక్కు కున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 597 మార్కులు సాధించిన గీతికను అభినందించిన గౌరు దంపతులు



విద్యార్థిని గీతికను అభినందిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో పదవ తరగతి ఫలితాల్లో మొదటి స్థానంలో 597 మార్కులు సాధించిన గీతికను ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు, నందికోట్కూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డిలు అభినందించారు. పది ఫలితాల్లో శ్రీ చైతన్య స్కూల్ కె9 బ్రాంచ్‌కి చెందిన గీతిక 597మార్కులు సాధించడంతో గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌరు దంపతులను విద్యార్థిని, తల్లిదండ్రులు, స్కూల్ ఉపాధ్యాయులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గౌరు దంపతులు విద్యార్థిని గీతికను, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థిని భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్,కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తంరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, శ్రీ చైతన్య విద్యా సంస్థల రీజినల్ ఇంచార్జ్ వెంకటేశ్వరరావు, స్కూల్ ప్రిన్సిపల్‌లు ముంతాజ్, అన్నపూర్ణ పాల్గొన్నారు.

# అబ్బీపురం గ్రామ నివాసికి డాక్టరేట్



సుభాన్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలం అబ్బీపురం గ్రామానికి చెందిన కంచి సుభాన్‌కు డాక్టరేట్ లభించింది. ఎస్కే యూనివర్శిటీ ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసినట్లు సుభాన్ తెలిపారు. గణిత శాస్త్రంలో ఫ్లూయిడ్ డైనమిక్‌లో వివిధ ప్రవాహ గతిశీలతలతో మాగ్నెటోహైడ్రో డైనమిక్ నాన్ -న్యూటోనియన్ ద్రవ ప్రవాహం యొక్క ఉష్ణ మరియు ద్రవ్యరాశి బదిలీ లక్షణాలు అనే అంశంపై రీసెర్చ్ చేశారు. అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో గణిత విభాగంలో పని చేస్తున్న అధ్యాపకులు డాక్టర్ గద్దల ప్రభాకర్‌రావు, కృష్ణదేవరాయ యూనివర్శిటీ గణిత విభాగం ప్రొఫెసర్ డాక్టర్ శోభలత పర్యవేక్షణలో ఈ పరిశోధనలు చేశారు. ఈయన రాసిన పరిశోధనా పత్రాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రచురితమయ్యాయి. దీంతో ఆయనకు డాక్టరేట్‌ను ఎస్కే యూనివర్శిటీ ప్రధానం చేసిందని అన్నారు. నంద్యాల జిల్లా బేతంచెర్ల పాలిటెక్నిక్ కళాశాలలో గణి విభాగంలో సీనియర్ అధ్యాపకుడిగా పని చేస్తున్న సుభాన్‌కు డాక్టరేట్ రావడంతో కళాశాల ప్రిన్సిపల్ శైలేంద్రకుమార్, సహ అధ్యాపక బృందం, సీనియర్ పాత్రికేయులు గద్వాల రామకృష్ణుడు ప్రత్యేకంగా అభినందించారు. మహానంది మండలంలో పలువురు ఆయనను అభినందించారు.

# ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం



ఎంపీపీ, మండ్లెం గ్రామ సర్పంచ్ కృపమ్మ, ఎంపీటీసీ వెంకటమ్మలను సత్కరించిన దృశ్యం

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గోపీకృష్ణ అధ్యక్షతన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు సువర్ణమ్మ, మండ్లెం గ్రామ సర్పంచ్ కృపమ్మ, జూపాడుబంగ్లా -1 ఎంపీటీసీ మోతే వెంకటమ్మలను జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవంలో భాగంగా పూలమాలలు, దుశ్సాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గోపీకృష్ణ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ రాజ్ వ్యవస్థ కీలకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలయ్య, సూపరిండెంట్ నూర్జహాన్, సీనియర్ అసిస్టెంట్ మద్దమ్మ, సీనియర్ పంచాయతీ కార్యదర్శులు తిప్పన్న, వెంకటసుబ్బారెడ్డి, షాలుబాష, లక్ష్మణ స్వామి, పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, మణికంఠ, సునీల్, మంజుల, విజయలక్ష్మి, కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# అందరికీ న్యాయం అందాలన్నదే నా ధ్యేయం..

**- వీడ్కోలు సన్మాన సభలోజూనియర్ సివిల్ జడ్జి అబ్దుల్ రహిమాన్**



వీడ్కోలు సన్మాన సభ దృశ్యం

**బనగానపల్లె, మేజర్ న్యూస్ :** న్యాయస్థానంలో ప్రతి ఒక్కరికి తరతమ బేధం లేకుండా అందరికి న్యాయం జరగాలన్నదే నా అభిమతమని, ఆ దిశలోనే తానుపనిచేశానని న్యాయవాదులకు ఎవరికైనా మనసు నొప్పించి ఉంటే వారికి తాను క్షంతవ్యుడినని బనగానపల్లె ఇంచార్జి జూనియర్ సివిల్ జడ్జిఅబ్దుల్‌రహెమాన్ అన్నారు. రాష్ట్ర వ్యాప్త జూనియర్ సివిల్ జడ్జీలబదిలీ స్థాన చలనంలో భాగంగా ఆయనను నెల్లూరుకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా బనగానపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఖాజా హుస్సేన్ శ్రీనివాసమూర్తి, ఉపాధ్యక్షుడు జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో గురువారం కోర్టు ప్రాంగణంలో ఘనంగా సన్మాన వీడ్కోలు సన్మాన సభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా జడ్జి అబ్దుల్ రెహమాన్ మాట్లాడు తూవృత్తి ధర్మంలో భాగంగా తాను పనిచేశానని అన్నారు. తన వలన ఎవరికైనా బాధ కలిగి ఉంటే క్షమించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు సీనియర్ , జూనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో సన్మాన సభలో పాల్గొని జడ్జి శ్రీ అబ్దుల్ రెహమాన్ బదిలీ కావటం తమకెంతో బాధగా ఉందని అన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ తరపున జడ్జికి శాలువతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఎం పరశురాం రెడ్డి,టి.మాధవరెడ్డి యూసుఫ్ హుస్సేన్, వెంకటేశ్వరరెడ్డి,అబ్దుల్ ఖైర్,అజాం హుస్సేన్ ఎం రఘురామిరెడ్డి ,ప్రకాష్ రెడ్డి, టీ.జగన్మోహన్ రెడ్డి,టి వెంకటేశం రాజ కుల్లాయి ,సయ్యద్ ఇర్ఫాన్, తులసిశ్వరమ్మ బాబావాలి ,అల్లావుద్దీన్ తప్పెట శీను , యు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

**-పల్లెలు పట్టణాలకు పట్టుకొమ్మలు..**
**-గ్రామాల అభివృద్ధికి పిఆర్ఐలు కీలకం.**
**-గ్రామాల్లో మహిళా సర్పంచులు వారి బాధ్యతలను భర్తలకు అప్పగింపకూడదు..**
**-నిస్వార్థ సేవతో గ్రామాల అభివృద్ధి సాధ్యం.**
**-జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా ఎంపీడీఓ వెల్లడి.**



మాట్లాడుతున్న మండల అధికారులు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలంలో గురువారం మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ బొంతల మునెప్ప ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ నిస్వార్ధ సేవతో గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని ఇందుకు పంచాయతీ రాజ్ వ్యవస్థ, ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యంతో సాధ్యమని ఎంపీపీ బొంతల మునెప్ప అన్నారు. అనంతరం ఎస్ఓ మాట్లాడుతూ 1922లో భారత రాజ్యాంగం 73వ చట్ట సవరణ జరిగింది. ఈ సవరణ ద్వారా గ్రామ,జిల్లా స్థాయిలో గ్రామ పంచాయతీల ద్వారా పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పడింది. ఈ సవరణ 1993 ఏప్రిల్24 నుండి అమలులోకి వచ్చిందని, భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 2010ఏప్రిల్ 24న మొదటిసారి జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాని ప్రారంభించారు. గ్రామాలు అభివృద్ధి పథంలో పరుగేతాలంటే పంచాయతీ రాజ్ పిఆర్ఐ లు కీలకమన్నారు. ఎన్నికైన మహిళా సర్పంచులు వారి వారి బాధ్యతలను భర్తలకు అప్పగింపారాదని సూచించారు. ప్రజా ప్రతినిధులు ప్రజల అభిప్రాయాలు వినడమే కాకుండా అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకువాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ,తాగునీటిసరఫరా,రహదారుల ఏర్పాటు, విద్యుత్, విద్యా, వైద్యం,సామజిక కార్యక్రమాలు,హరితహారం,మౌలిక సదుపాయల కల్పన,గ్రామసభల నిర్వహణ వంటి అంశాలను అమలు పరచి గ్రామాల అభివృద్ధికి పాటు పడాలని ఈఓఆర్డి ఈశ్వరయ్య స్వామి సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ బొంతల మునెప్ప, ఈఓఆర్డి ఈశ్వరయ్య స్వామి,పిఆర్ ఏఈ. ప్రకాష్,ఎస్ఓ. శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ జయప్రకాశ్, జూనియర్ అసిస్టెంట్ మంజుల, పంచాయతీ సెక్రటరి సునీల్ రాణి,ఇంజినీరింగ్ అసిస్టెంట్లు,ఉపాధిహామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అమాయక ప్రజలపై ఉగ్రదాడి ఒక అమానవీయ హింస

**-ఉగ్ర రక్కసిపై ఆదోని డాక్టర్ల సంఘం ఆందోళన**
**-మధు హాస్పిటల్ నుంచి భీమాస్ సర్కిల్ వరకు క్యాండిల్ ర్యాలీ**



ఉగ్రవాదుల మారణకాండను ఖండిస్తూ ఆదోని డాక్టర్లు కొవ్వొత్తులతో ర్యాలీ

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** 'జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ప్రకృతి అందాలను చూడ్డానికి వెళ్లిన 28 మంది అమాయక ప్రజలను ఉగ్రవాదులు అతి కిరాతకంగా కాల్చిచంపడం ఒక అమానవీయ హింస' అని మధు హాస్పిటల్ అధినేత డాక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి, ఆదిత్య నర్సింగ్ హెూమ్ డాక్టర్ ఆదిత్య కుమార్, డాక్టర్లు ఓం కృష్ణమూర్తి, గోపినాథ్, మధుసూదన్, రాఘవేంద్ర, శివ ప్రకాష్ రెడ్డి, హరీష్, సూరదాసులు విచారం వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల మారణకాండ (టెర్రరిస్ట్ అటాక్)ను ఖండిస్తూ.. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మరియు ఆదోని డాక్టర్ల సంఘం ఆధ్వర్యంలో గురువారం రాత్రి పట్టణంలో కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ స్థానిక మధు హాస్పిటల్ నుంచి భీమాస్ సర్కిల్ వరకు సాగింది. ఈ పాశవిక దాడిలో మృతి చెంది శోకతప్తులైన వారి కుటుంబీకులకు వైద్యులు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడిన వారు త్వరగా క్షేమంగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల భారీ ర్యాలీ

- **వక్ఫ్ బోర్డు బిల్లును ఉపసంహరించుకోవాలని చేయాలని డిమాండ్**

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** వక్ఫ్‌బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా గురువారం ముస్లిం మైనార్టీలు, వివిధ రాజకీయ, ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఆదోని పట్టణంలో ముస్లింలు భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. దీనికి మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డితో పాటు వైసీపీ, కాంగ్రెస్ పార్టీ, సీపీఐ, సీపీఎం నాయకులు మద్దతు పలికారు. ఈ ర్యాలీ జాతీయ జెండాతో పట్టణంలోని స్థానిక తిక్కస్వామి దర్గా నుంచి ఎన్టీఆర్ విగ్రహం, భీమాస్ సర్కిల్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయంకు చేరింది. పలువురు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మైనార్టీల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. వక్ఫ్‌బోర్డు ఆస్తులను ప్రభుత్వంతమ ఆధీనంలోకి తీసుకొని ముస్లిం మైనార్టీలకు అన్యాయం చేసే పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. వక్ఫ్ బోర్డు బిల్లు ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఎట్టి పరిస్థితుల్లో వక్ఫ్ బిల్లును అమలు కానివ్వబోమన్నారు. వక్ఫ్ బిల్లు చట్టం, చట్టబద్ధతపై సుప్రీంకోర్టులో విచారణ మొదలు పెట్టిందని, చట్ట ప్రకారం కోర్టుల ద్వారా వక్ఫ్ బిల్లును అమలు కాకుండా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ముస్లిం మైనార్టీలను బలహీనం చేసేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఇప్పటికైనా పార్లమెంటులో చేసిన వక్ఫ్ బోర్డు బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, వైసీపీ పార్టీ నాయకులు, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చిరస్మరణీయురాలు శోభమ్మ



శోభ నాగిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** ఆళ్ళగడ్డ నియోజకవర్గ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పర్చుకొన్న చిరస్మరణీయురాలు దివంగత ఎమ్మెల్యే భూమా శోభా నాగిరెడ్డి అని టిడిపి రాష్ట్ర మైనారిటి సెల్ ఉపాధ్యక్షుడు అన్సర్ బాష,టిడిపి మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డిలుపేర్కొన్నారు. గురువారం స్థానిక పాత బస్టాండ్ కాలనీలోని మహబూబ్ టాకీస్ ఆవరణంలో శోభ నాగిరెడ్డి వర్ధంతి వేడుకలను టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమా అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్ అన్సర్ భాష ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు భూమా అభిమానులు శోభా నాగిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శోభ నాగిరెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేసేవారు అన్నారు. ఆమె అడుగుజాడల్లో నడిచి మండల అభివృద్ధికి పాటుపడతామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి, కొలిమిమాబుషరీఫ్, కొలిమిమాభాష,జెట్టి నాగరాజు, ముల్లా అజిముద్దీన్, సల్లా నాగరాజు, గుత్తి నర్సింహులు, రమేష్‌జల్సా గౌస్,ఖలీల్ , ముళ్ళ ఆలంశ గారి హనీఫ్, జెట ఖలీల్ మబూలాల్ ,ముల్లా గఫార్, రియాజ్, టైలర్ ఖాదర్, జెట్టి నాగరాజు,సాయి, అశ్రాఫ్, టైలర్ భాష,బషీర్, నాగూర్ ,ఇంతియాజ్ ,పెద్ద మొహమ్మద్, మహమూద్, షబ్బీర్, బారిక్ చామల్, ,రాజేష్, ,వెంకటయ్య, కసినేని ఓబులేష్ భూమా అభిమానులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓ శ్రీనివాసరావుకు సన్మానం




ఎంపిడిఓ శ్రీనివాసరావును సన్మానించిన సిబ్బంది

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** పంచాయితీరాజ్ డేను పురస్కరించుకొని గురువారం ప్యాపిలి ఎంపిడిఓ శ్రీనివాసరావును కార్యాలయ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయంలోని సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పంచాయితీరాజ్ డేను సందర్భంగా ఎంపిడిఓ శ్రీనివాసరావుతో పాటు మండల పరిషత్ సిబ్బందిని, పంచాయితీ కార్యదర్శులను, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి బాలకృష్ణ, పంచాయితీరాజ్ శాఖ ఏఈ ప్రభాకర్‌రెడ్డి, మేజర్ గ్రామ పంచాయితీ ఈఓ శివశంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో శ్రీశైల హై స్కూల్" విద్యార్థుల ప్రతిభ

**ప్రతిభావంతులను ప్రశంసించిన పోచా..**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** 2025 మార్చి లో నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బ్రహ్మానందరెడ్డి, విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ రవీంద్రనాథ్ తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ శ్రీశైల హైస్కూల్ పాఠశాల టాపర్లుగా నిలిచిన తేజశ్రీ (589 మార్కులు) మనీషా (561) అనూష (553) కావ్యా బాయి(541) మార్కులు సాధించారని తెలిపారు . ఇందుకు కృషి సల్పిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. విద్యార్థులు పట్టుదలతో కృషి చేస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు.

# స్వర్గీయ ఎమ్మెల్యే శోభా నాగిరెడ్డికి ఘనంగా నివాళులు





**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** స్వర్గీయ ఎమ్మెల్యే శోభా నాగిరెడ్డి పదవ వర్ధంతి వేడుకలు గురువారం ఆళ్లగడ్డ పట్టణంలో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ దంపతులు, తాలూకా టిడిపి యువ నాయకులు భూమా జగత్ విక్యాత్ రెడ్డి లు శోభా ఘాట్ కి వెళ్లి స్వర్గీయ శోభా నాగిరెడ్డి సమాధి వద్ద నివాళులర్పించారు. శోభానాగిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో రక్తదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ భూమా దంపతుల ఆశయ సాధన కు కృషి చేస్తామన్నారు.

**స్వర్గీయ శోభనాగిరెడ్డికి నివాళులర్పించిన మంచు మనోజ్ , మౌనిక దంపతులు :** స్వర్గీయ ఎమ్మెల్యే భూమాశోభా నాగిరెడ్డికి భూమా మౌనిక ,మంచు మనోజ్ దంపతులు నివాళులర్పించారు. గురువారం శోభా ఘాట్లో స్వర్గీయ ఎమ్మెల్యే శోభా నాగిరెడ్డి సమాధి వద్ద భూమా మౌనిక మంచు మనోజ్ దంపతులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా భూమా మౌనిక కన్నీటి పర్యంతమయ్యారు. భూమా కిషోర్ రెడ్డి నివాళులు స్వర్గీయ ఎమ్మెల్యే శోభా నాగిరెడ్డికి తాలూకా వైసిపి నాయకులు భూమా కిషోర్ రెడ్డి నివాళులర్పించారు. శోభాఘాట్‌లోని ఆమె సమాధి వద్ద పూలమాలవేసి కిషోర్ రెడ్డి నివాళులర్పించారు.

# మహమ్మద్ ఆదిల్ ను అభినందించిన డీఈవో



అభినందిస్తున్న డీఈవో జనార్దన్ రెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఎస్ ఎస్ సి 2025 పరీక్షల ఫలితాలలో ఆళ్లగడ్డ టౌన్ లోని విశ్వశాంతి హై స్కూల్ విద్యార్థి అచ్చుకట్ల మహమ్మద్ ఆదిల్ 596 మార్కులతో రాష్ట్ర స్థాయి 5వ ర్యాంకు సాధించి విజేతగా నిలిచాడు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థికి అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ జ్ఞాపికను మొదటిసారిగా నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వెళ్లి జిల్లా విద్యాశాఖ అధికారి పి జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా అపుస్మ జ్ఞాపికను బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పి జనార్దన్ రెడ్డి విశ్వశాంతి హై స్కూల్ కరస్పాండెంట్ సి శ్రీనాథ్ రెడ్డి ని మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి మహమ్మద్ ఆదిల్ శుభాకాంక్షలు అభినందలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి అనుకున్న లక్ష్యాన్ని సంకల్పాన్ని సాధించి ఉన్నత స్థాయిలో రాణించి ఆళ్లగడ్డకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొనిరావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా, విశ్వశాంతి హై స్కూల్ ఉపాధ్యాయుడు కె సునీల్ కుమార్, ఎస్ కే ఆర్ ఎన్ జిల్లా పరిషత్ పాఠశాల హెడ్మాస్టర్ ఏ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

# వర్క్ ఫ్రమ్ హోమ్ ఐటి అభ్యర్థులకు ఆన్‌లైన్ పరీక్ష

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** గ్రామ,వార్డు సచివాలయాల డైరెక్టర్ ఆదేశాల మేరకు ఆయా సచివాలయాల్లో వర్క్‌ఫ్రమ్ హోమ్ అభ్యర్థులకు ఆన్‌లైన్ పరీక్షలు గురువారం నిర్వహించారు. చాగలమర్రి పట్టణంలోని 4వ సచివాలయంలో నిర్వహిస్తున్న ఆన్ లైన్ పరీక్షను మండల పరిషత్ కార్యాలయ సీనియర్ సహాయకులు బాబుపర్యవేక్షించారు. స్వర్ణాంధ్ర @2047లో భాగంగా ఐటి గ్లోబల్ క్యాపబులిటీ ఏకో



ఆన్‌లైన్ పరీక్షను పర్యవేక్షిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి వర్క్ ఫ్రమ్ హోమ్ అవకా శాలు కల్పించేందుకు ప్రభుత్వం ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. సర్వేలో మండల వ్యాప్తంగా సుమారు 300 మంది వర్క్ ఫ్రమ్ హోమ్ వారిని గుర్తించడం జరిగిందన్నారు. వారిలో ఆసక్తి గల వారికి ఈ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.

# హిందువులపై దాడి చేయడం పిరికిపంద చర్య



**బేతంచెర్ల, మేజర్ న్యూస్ :** కాశ్మీర్‌లోని పహల్గం పర్యాటక కేంద్రంలో అమాయక ప్రజలైన హిందువుల పై ఉగ్రవాదులు దాడి చేయడం పిరికిపంద చర్య అని బేతంచెర్ల హిందూ పరిరక్షణవేదిక ఆధ్వర్యంలోఅమ్మవారిశాల నుండి అంగళ్ల బజారు పాతబస్టాండ్, మీదుగా కొత్త బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ చేశారు. అనంతరం హిందు పరిరక్షణ వేదిక నిర్వాహ కులు నాగ మోహన్, గుని నాగరాజులు మాట్లాడుతూ 28మంది అమాయక హిందువులను పాకిస్తాన్ ఉగ్రవాదులు కిరాతకంగా చంపడం దారుణాని అన్నారు. మరణించిన కుటుం బాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, వారి ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనంపాటించారు. దాడి చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రామ్మూర్తి, గుండగోపాల్, ధర్మారెడ్డి, మారుతి శర్మ, వివిధపార్టీలనాయకులు, అధికసంఖ్యలోహిందుబంధువులు పాల్గొన్నారు.

# ప్రతిడీలర్,ఎండియులు ఈకెవైసి తప్పనిసరిగా చేయాలి..





**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండలంలోని ప్రతి రేషన్ షాపు డీలర్ అలాగే ఎండియులు కలిసి బియ్యం కార్డుదారులలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఇ.కె.వై.సి.ని తప్పనిసరిగా చేయించాలని మండల తాహశీల్దారు గీతా ప్రియదర్శిని అన్నారు. గురువారం పెద్దకడుబూరు మండల కేంద్రంలో స్థానిక తాహశీల్దారు కార్యాలయంలో జరిగిన డీలర్. ఎండియులు సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆమె పలువురు డీలర్లు. ఎండియులు ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి కార్డులు ఉన్న సభ్యులను. ఆధార్ కార్డు కల్గిన వారిని కూడా ఖచ్చితంగా ఇ.కె.వై.సి చేయించాలని అలా చేయని పక్షంలో డీలర్. ఎండియులు పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగునే ప్రతి నెల రేషన్ కార్డుదారులకు ప్రతి నెల ఒకటవతేదిన ఉదయం నుంచి ఎండియులు తమ వాహనాలు ద్వారా నిత్యావసర సరకులు పంపిణీ చేయాలని ఆమె తెలిపారు. అలాగే ప్రతి డీలర్ తమ తమ రేషన్ షాపుల వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అధేవిధంగా కార్డు దారులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే చెక్కర తదితర సరకులను ఇవ్వాలని. రేషన్ పంపిణీలో అక్రమాలకు పాల్పడిన డీలర్. ఎండియులపై తాముకఠిన చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితి ఉంటుందని ఆమె గట్టిగా వారిని హెచ్చరించారు. అధేలాగున ఇ.కె.వై.సి.లో ఏవైనా లోపాలు ఉన్నట్లు అయితే తమ దృష్టికి తీసుకొని రావాలని అమెసూచించారు. ఈసమావేశంలో ఎంఆర్ఐ జెర్మియా. సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు. డీలర్లు. ఎండియులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల విద్యార్థుల విజయభేరి



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** పదవ తరగతి 2025 పరీక్షా ఫలితాల లో శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల విద్యార్థులు అద్భుత ప్రతిభ తో విజయభేరిమ్రోగించారు. విద్యార్థులు సాధించిన ఈ విజయాన్ని పురస్కరించుకొని అభినందన సభను ఏర్పాటు చేసారు. ఈ అభినందన సభకు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ఈ విజయం పాఠశాలకు ఎంతో గర్వకారణం అని విద్యార్థుల పురోగతే లక్ష్యంగా నిర్వహిస్తున్న తమ పాఠశాల సాధించిన ఈ విజయాలే ఇందుకు తార్కాణాలని తెలియజేశారు. 593 మార్కులతో తమ పాఠశాల విద్యార్థి మేటి ఫలితాన్ని సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అత్యున్నత ఫలితాలను సాధించిన పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో, మెమెంటోలతో సత్కరించారు. అంతేకాకుండా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు ఇంతటి ఘన విజయాన్ని సాధించడానికి కారకులైన పాఠశాల యాజమాన్యం పట్ల అభినందనలు తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లి దండ్రులు పాల్గొని ఈ అభినందన సభను విజయవంతం చేశారు.

# ఘనంగా భూమా శోభనాగిరెడ్డి వర్ధంతి వేడుకలు

**-భూమా శోభనాగిరెడ్డి వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు సిద్ది సత్యనారాయణ**

**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే భూమా శోభనాగిరెడ్డి 11వ వర్ధంతి వేడుకలు మండలకేంద్రంలో టిడిపి నాయకులు సిద్ది సత్యనారాయణ ఆధ్వర్యం లో భూమా శోభనాగిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిద్ది సత్యనారాయణ మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గం లో రామరాజ్యాన్ని తలపించిన భూమా శోభనాగిరెడ్డి పాలనలో అభివృద్ధి. సంక్షేమం



పార్టీలకతీతంగా అందించారని పాలనలో తనముద్ర వేసుకొని ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసుకున్నారని అయన అన్నారు. అలాగే మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో టిడిపి నాయకులు పైడెలా పవన్ రెడ్డి. చవ్వా శివారెడ్డి ఆధ్వర్యంలో భూమా శోభనాగిరెడ్డి వర్ధంతి వేడుకలు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ భూమా శోభనాగిరెడ్డి పెదప్రజల పక్షపాతి అని నిరంతరం ఆళ్లగడ్డ నియోజకవర్గం అభివృద్ధి కీ నిరంతరం కృషిచేసారని వారు అన్నారు నియోజకవర్గ ప్రజల ప్రజల హృదయాల్లో చీర స్థాయిగా నిలిచిపోయారనిఅన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు సిద్ది సత్యనారాయణ మాధవయ్య రమేష్ గురప్ప వెంకటసుబ్బయ్య పైడెలా పవన్ రెడ్డి చవ్వా శివారెడ్డి టిడిపి నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం



గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సహాయకులు బాబు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ రాజ్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ ఎక్కడ లేని విధముగా మన పంచాయతీ రాజ్ వ్యవస్థ ఉండటం గర్వ కారణం అనిఅన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయుటకు అధికారులు గ్రామ స్థాయిలో పంచాయతీలు కల్పించారు. ఇందులో భాగస్వామ్యములు అయిన అన్ని శాఖల ఉద్యోగుల కన్నా పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. ప్రజలు తో నేరుగా సంబంధాలు కలిగిన ఉద్యోగులు అని తెలుపుతూ పంచాయతీ రాజ్ దినోత్సవము సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి ఏపిఓ ఖాసీం,పంచాయతీ కార్యదర్శులు సబియా,ఆదినారాయణ,ఎంసిఓ రాజ్‌కుమార్,సచివాలయ,ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# పహాల్గామ్ ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించిన- ఏపీటీఎఫ్

**బనగానపల్లె రూరల్ , మేజర్ న్యూస్ :** జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాం గ్రామంలో విహార యాత్రికులపై జరిగిన ఉగ్రవాద దాడి హేయమైన చర్యగా పరిగణిస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు బేరి మాధవ స్వామి తీవ్రంగా ఖండించారు. ఈ దాడి అమాయక మరియు సామాన్య ప్రజల జీవితాలపై అమానవీయ దాడి మాత్రమే కాదని క్రూరమైన హత్య, విహార యాత్రికులను హింసించడం, నాగరికత విలువలపై ప్రత్యక్ష దాడిగా , ఇది మన దేశ ఐక్యత, సమగ్రతను దెబ్బ చేసే విధంగా ఉందని దీనిని అత్యంత బలమైన పదజాలంతో ఏపీటీఎఫ్ ఖండిస్తుందని తెలిపారు. భారత దేశ ప్రజలమైన మనం శాం





సమావేశంలో మాట్లాడుతున్న మాధవస్వామి

తి సంయమనం, ఐక్యతను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. మధుసూదన్ రావు మాట్లాడుతూ అమాయక ప్రజల పై అమానవీయ దాడిని దేశ ప్రజలు ఐక్యత తో ఉండి తిప్పి కొట్టాలని ఉగ్రదాడి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. దేశ ప్రజలుగా పౌరులుగా మనమంతా ఐక్యంగా కలిసి దేశ సమగ్రతను ఔనత్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. బనగానపల్లె డివిజన్ ఏపీటీఎఫ్ కార్యాలయంలో మండల అధ్యక్షులు జె .వెంకట కృష్ణుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు రాష్ట్ర కౌన్సిలర్లు వి .సుబ్బారాయుడు కె. గోవింద నాయక్, అవుకు మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఎం. పోలియ నాయక్, ఎస్.ఓబులేసు, కొలిమిగుండ్ల మండల ప్రధాన కార్యదర్శి కె. రమేష్, నాయకులు వై. సుంకన్న, కె. శేఖర్, మహమ్మద్ ఖాద్రి, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాద బాధితులకు అండగా ఉందాం..!

**- కాశ్మీరు మృతులకు నివాళులర్పించిన జనసేన**

**- జనసేన నాయకులు మండ్లెం రామిరెడ్డి**

**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** జమ్ము కాశ్మీర్ లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు చనిపోయారని కుటుంబాలకు అండగా ఉంటామని నందికొట్కూరు జనసేన పార్టీసీనియర్ నాయకులు మండ్లెం రామిరెడ్డి అన్నారు .గురువారం నియోజవర్గం జనసేన పార్టీ తరపున కొవ్వొత్తులతో నిరసన తెలుపుతూ జనసేన కన్నీటి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ థియేటర్ యజమాని రామిరెడ్డి, సీనియర్ మదిలేటి జనసేన.. మారుతి ఫోటో స్టూడియో బాలరాజు జనసేన.. ఎస్సార్ స్టూడియో సతీష్ కుమార్.. పుష్పరాజు జనసేన.. కుమార్ జనసేన. శశి కుమార్ జనసేన మణికాంత్ జనసేన మహబూబ్ బాషా జనసేన కిషోర్ జనసేన వంట మాస్టర్ శీను జనసేన సోలమన్ రాజు జనసేన వేణుగోపాల్ జనసేన సాగర్ జనసేన.. వీపనగండ్ల రాజేష్ జనసేన.. క్రాంతి. మరియు తదితరులు పాల్గొన్నారు.



# శశికళ ఆడపిల్ల కాదు పులి అని నిరూపిస్తా...

- కురువ సంఘానికి రూ.10లు ఇవ్వని వారు కార్పొరేషన్ ఛైర్మెన్ ..
- బాధిత కుటుంబానికి ఒక్క రూపాయి ఇవ్వని దేవేంద్రప్ప...
- నేను కాదు కర్ణాటక... మాన్వి పేరు పెట్టుకున్న వారు కర్ణాటక...



మాట్లాడుతున్న వైసీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ కృష్ణ మోహన్

**ఆలూరు, మేజర్ న్యూస్ :** వైసీపి జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలిగానే కాక కురువ సంఘం లో పుట్టిన ఆడబిడ్డ అని కనికరం లేకుండా నా అంతు చూస్తా అని కురువ కార్పొరేషన్ ఛైర్మెన్ మాన్వి దేవేంద్రప్ప మాట్లాడడం విడ్డూరంగా ఉందని నేను కర్ణాటకలో వ్యాపారం చేయడానికి వెళ్లి అక్కడ జరిగిన ఎన్నికల్లో ప్రజలు నాకు పట్టం కట్టి డిప్యూటీ మేయర్ పదవి ఇచ్చారని నేను ఆంధ్రబిడ్డను అని దేవేంద్రప్ప కు తెలియదా అని ప్రశ్నించారు. ఇంటిపేరు కర్ణాటకలోని మాన్వి గ్రామం పేరు పెట్టుకొని తన సోదరులకు కర్ణాటకలో ఉద్యోగాలు పొందిన కురువ కార్పొరేషన్ ఛైర్మెన్ దేవేంద్రప్ప నన్ను ప్రత్యేకంగా విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆలూరు విశ్రాంతి భవనంలో జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అరికెర ఫీల్డ్ అసిస్టెంట్ కురువ ఈరన్న కుటుంబానికి సహాయం చేశారని నేను కూడా కుట్టు మిషన్ చేతనంత సహాయం చేశానని కురువ కార్పొరేషన్ ఛైర్మెన్ ఒక్క రూపాయి ఇవ్వకుండా ఎంపి ఇచ్చిన అమౌంట్ తాను ఇచ్చినట్లు ఫీలవుతున్నారని అన్నారు. ఉద్యోగాలకు వెళ్లిన వారు ఆ రాష్ట్రం వాళ్ళు అయిపోతారా ఎన్నికల్లో గెలుపు,ఓటములు సహజం అని కురువ సంఘం కోసం పార్టీలను పక్కపెట్టి వారికోసం హాస్టల్,ఫంక్షన్ హాల్ కోసం నేను ముందుకు వస్తానని నాతో పాటు మీరు ముందుకు రావాలని అన్నారు. ఒక మహిళను పట్టుకొని విమర్శలు చేయడం తగదని శశికళ ఆడపిల్ల కాదు అడపులి అని తెలిసేలా చేస్తానన్నారు. ఇక పార్టీల విషయానికి వస్తే నాడు వైఎస్ జగన్ రైతుల కోసం భరోసా,అమ్మ ఒడి ఇచ్చారని కానీ నేడు చంద్రబాబు ఉచిత పథకాలు చెప్పి అధికారంలోకి వచ్చారని టీడీపి నాయకులు ప్రజల్లోకి వెళ్ళడానికి జంకుతున్నారని అన్నారు. సమావేశం లో వైసీపి నాయకులు కృష్ణ మోహన్, ఉరుకుందు,మల్లికార్జున, నాగేంద్ర,వీరేష్ లు కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# “ఆ గ్రామపంచాయతీ” మాకొద్దు..?

- విముఖత చూపుతున్న పంచాయతీ కార్యదర్శులు...
- విధులు నిర్వహించడానికి భయపడుతున్నట్లు సమాచారం
- రాజకీయ నాయకుల ఒత్తిడా..? అధికారుల ఒత్తిడా..?
- సమస్యలు తీర్చలేక ,సహకారం లేక వెళ్లిపోతున్నారా..?

**పెద్దకడుబూరు గ్రామ పంచాయతీ అంటే మా కొద్దు.. మేము విధులు నిర్వహించలేమని, పలువురు గ్రామపం చాయతీ కార్యదర్శులు ఈ గ్రామ పంచాయతీలో విధులు నిర్వహించడానికి రావడానికి భయపడు తున్న ట్లు సమాచారం. మండలంలో 20 గ్రామ పంచా యతీలు ఉన్నాయి. అందులో ఐదు గ్రామ పంచాయ తీలకు పెద్దకడుబూరు. హెచ్. మురువణీ. జాలవాడీ. బసలదొడ్డి. కల్లుకుంట గ్రామ పంచాయతీలకు రెగ్యులర్ కార్యదర్శులు లేకపోవడంతో ఇంఛార్జీ కార్యదర్శిలే నెలలు తరబడి కొనసాగుతున్నారు.దీంతో మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న త్రాగునీటి సమస్య, డ్రైయినేజీలో పేరుకొని పోతున్న పూడిక,సిమెంట్ రోడ్లు వీధిదీపాలు లో వంటి సమస్యలు తీరక ,పట్టించుకొనే నాధుడు లేక ప్రజలు సతమతమవుతున్నారు.పెద్దకడు బూరు గ్రామ పంచాయతీలో విధులు నిర్వహించాలంటే తలకు మించిన భారంగా మారుతుందని అందువల్ల గ్రామంలో పనిచేసేందుకు చాలా మంది పంచాయతీ కార్యదర్శు లు విముఖత చూపుతున్నారు.**




**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** ముఖ్యంగా గ్రామంలో సుమారు 12వేలకు పైగా జనాభా ఉంది. గ్రామ పంచాయతీకి ఎవరైనా కొత్తగా పంచాయతీ కార్యదర్శులు వస్తే రాజకీయ నాయకుల నుండి పై అధికారుల నుండి ఒత్తిడి పెరుగుతుందని ఈ వోత్తిడికి తట్టుకోలేక విధులలో హాజరైన పంచాయతీ కార్యదర్శులు కొద్ది కాలానికే పంచాయతీ కార్యదర్శిలు ఇక్కడ నుంచి ఎక్కడికైనా బదిలీ పై వెళ్లి పోదామా లేక ఇతర గ్రామ పంచాయతీలకు వెళ్లి పోదామని ప్రయత్నాలు చేసుకుంటూ తమకు వేరే పంచాయతీలకు బదిలీలు చేసే విధంగా పై అధికారులను బ్రతిమిలాడుకొని వెళ్లిపోతున్నట్లు సమాచారం. అలాగే ఇక్కడ గతంలో పని చేసిన ఇంఛార్జీ పంచాయతీ కార్యదర్శిలు సంవత్సరం కంటే ఎక్కువ రోజులు పని చేసిన దాఖలాలు కనిపించడం లేదని, పెద్దకడుబూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి రెగ్యులర్‌గా లేక పోవడంతో జనన, మరణ ధృవీకరణ పత్రాలు కోసం ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెల్పుతున్నారు. గ్రామంలో ఏ చిన్న విషయం కోసం అయిన పంచాయతీ కార్యదర్శి వద్దకు పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామ పంచాయతీలో విధుల్లో పంచాయతీ కార్యదర్శి లేక పోవడంతో పనులు నిల్పుకొని తీవ్ర ఇబ్బం దులకు గురౌతున్నట్లు పలువురు గ్రామస్తులు వాపోతున్నారు. మరీ..ఈ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు భయాందళనకు గురి కావడం పట్ల కారణం ఏమి టో..?రాజకీయ నాయకుల ఒత్తిడా..? అధికారుల ఒత్తిడా..? లేక గ్రామాల్లో సమస్యలు ఎక్కువగా ఉండడం,సమస్యలు తీర్చేందుకు సహకారం లేకపో వడం..? అన్నది అంత చిక్కని ప్రశ్నగా మారిందని పలువురు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. జిల్లా పంచాయతీ అధికారులు ఐదు గ్రామ పంచాయతీల కు రెగ్యులర్‌గా పంచాయతీ కార్యదర్శిలను నియమించాలని అయాగ్రామాల ప్రజలు కోరుతున్నారు. దీని పై జిల్లా అధికారులు ఏ విధంగా స్పందిస్తారో..ఎలాంటి చర్యలు తీసుకుంటారో.. రెగ్యులర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిని నియమిస్తారో..వేచి చూడాలి మరీ..?

## ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గురువారం పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఎంపిడిఓ జివిఎస్ రెడ్డి, ఎంఈఓ శ్రీనివాసులు, ఎంపిటిసిలు చంద్రశేఖర్‌రెడ్డి, మునిస్వామి, మండల అధికారులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ జివిఎస్ రెడ్డి తదితరులు రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.



బిఆర్ అంబేద్కర్, గాంధీ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న దృశ్యం

## ఎన్‌టిఆర్ ఆరోగ్యశ్రీ విసీగా డాక్టర్ పి.చంద్రశేఖర్



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** డాక్టర్ ఎన్‌టిఆర్ విశ్వవిద్యాలయం మెడికల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్‌గా కర్నూలు ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ పి చంద్రశేఖర్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. యూనివర్సిటీ విసీ పోస్టు కోసం పెద్ద ఎత్తున పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్‌టిఆర్ యూనివర్సిటీ విసీగా కర్నూలుకు చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ పి చంద్రశేఖర్ పేరును గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు సిఫారసు చేశారు. గవర్నర్ ఆమోదంతో విసీగా చంద్రశేఖర్‌ను ప్రభుత్వం నియమించింది. డాక్టర్ పి చంద్రశేఖర్ గత కొన్నేళ్లుగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి కార్డియాలజీ విభాగంలో తనకంటూ ఓ ప్రత్యేకతను నిలుపుకుని కార్డియాలజీ డెవలప్‌మెంట్ కోసం, రోగులకు మెరుగైన సేవలు అందించడం కోసం ఆయన కృషి ఎనలేనిది. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి సుపరింటెండెంట్‌గా పనిచేసిన సమయంలో ఆసుపత్రి డెవలప్‌మెంట్ అంటే ఏంటి అనేది చేసి చూపించిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుతం పనిచేస్తున్న కార్డియాలజీ విబాగంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కార్డియాలజీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న తనకు కూటమి ప్రభుత్వంలో సిఎం చంద్రబాబు విసీగా అవకాశం కల్పించడంతో తనపై మరింత బాధ్యత పెరగడంతో పాటు ప్రజలకు ఇంకా సేవ చేసే భాగ్యం దక్కిందని డాక్టర్ పి చంద్రశేఖర్ తెలిపారు.

## జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ , మేజర్ న్యూస్ :** పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో నూతన జొన్నల కొనుగోలు కేంద్రంను గురువారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రారంభించారు. ఈ సందర్భం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూజొన్నల కొనుగోలు కేంద్రం పెట్టడం ముఖ్యం కాదని, రైతులకు త్వరగా అకౌంట్లో డబ్బులు వచ్చే లాగా చూడాలని రైతులను ఇబ్బందులు పెట్టకూడదు అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అధికారులను ఆదేశించారు.రైతులు భూసార టెస్టింగ్ కోసం చాలా దూరం వెళ్తున్నారని దానివల్ల చాలా డబ్బులు ఖర్చు అవుతున్నాయని అలాకాకుండా ఆళ్లగడ్డలోనే రైతుల కోసం టెస్టింగ్ చేపించే లాగా చూసుకుంటానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ రైతులకు భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వంలో రైతే రాజు అంటూ మాయ మాటలు చెప్పి వారిని దగా చేసిందన్నారు. రైతులు ఈ క్రాఫ్ కచ్చితంగా చేపించుకోవాలని ఎందుకు అంటే పంట చేతికి వచ్చే సమయంలో ఏదైనా నష్టం జరిగితే ప్రభుత్వం నుంచి నష్టపరిహారం రావడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ రామ్మోహన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ కార్ తెచ్చి నారాయణస్వామి, టిడిపి నాయకులు సిరివెళ్ల శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ హుస్సేన్ భాష, మార్బ్ఫడ్ ప్రవీణ్, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహానందీశ్వరుడి సన్నిధిలో జడ్జీ తంగమణి పూజలు



**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్య క్షేత్రమైన మహానందిలో నంద్యాల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి తంగమణి పూజలు నిర్వహించారు. గురువారం క్షేత్రానికి వచ్చిన వీరికి ఆలయ మర్యాదలతో పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ కామేశ్వరి సమేత మహానందీశ్వర స్వామివార్లకు అభిషేకార్చన పూజలు నిర్వహించారు. వేదపండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేయగా అధికారులు శేష వస్త్రంతో సత్కరించారు.

## క్రమశిక్షణతో కూడిన సాధన అవసరం

**– స్కేటింగ్ సాధనతో ఆరోగ్యవంతులుగా ఉండాలి**




**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన సాధన స్కేటింగ్‌లో ప్రతిరోజు చేస్తే ఉత్తమ క్రీడాకారులుగా ఎదగవచ్చని చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ డాక్టర్ ప్రియదర్శిని అన్నారు. గురువారం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ స్కేటింగ్ రింకు నందు ఇటీవల రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు ప్రశంసపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియదర్శిని మాట్లాడుతూ క్రీడాకారులు ప్రతిరోజు కొంత సమయాన్ని క్రీడా సాధనకు కేటాయిస్తే మంచి ఆరోగ్యంతో ఉంటారని అభిప్రాయపడ్డారు. అనంతరం జిల్లా ఎస్‌సి,ఎస్‌టి మానిటరింగ్ కమిటీ సభ్యుడు సురేంద్ర మాట్లాడుతూ ఆధునిక జీవితంలో విద్యార్థులు స్కేటింగ్ క్రీడ నేర్చుకుని సాధన ఫలితాలు సాధించడం శుభపరిణామమన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను స్కేటింగ్ సాధన వైపు పంపడం అభినందనీయమన్నారు. జిల్లా స్కేటింగ్ సంఘం సిఈఓ సునీల్ కుమార్, ప్రధాన కార్యదర్శి అబు బాకర్, జిల్లా స్కేటింగ్ సంఘం సంయుక్త కార్యదర్శి పునీతా చౌదరి, స్రవంతి, కోచ్ ఇర్ఫాన్, జయవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.